గంగాధర: మధురానగర్ చౌరస్తాలో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

రామడుగు: ప్రశాంత్ భవన్‌లో కేక్ కట్‌చేసి అనాథ చిన్నారులకు అందిస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నేత వీర్ల వెంకటేశ్వరరావు

మానకొండూర్: పాఠశాలలో మొక్కలు నాటుతున్న మాజీ ఎమ్మెల్యే రసమయి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీఆర్

ఇల్లందకుంట:కేక్ కట్ చేస్తున్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్ విజయ, మాజీ ఎంపీపీ పావని, నాయకులు

పండుగలా పుట్టిన రోజు

- కేక్‌లు కోసి.. స్వీట్లు పంచిన నాయకులు, ప్రజలు
- ఊరూరా వృక్షార్చన
- విస్తృతంగా సేవా కార్యక్రమాలు

ఘనంగా తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ బర్త్‌డే


కార్పొరేషన్: జిల్లా కేంద్రంలోని వేంకటేశ్వరాలయం వద్ద అల్పాహారం పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు

ఉద్యమనేత, అభివృద్ధి ప్రదాత తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ బర్త్‌డే అంబరాన్నంటింది. సామాజిక సేవ వెల్లువెత్తింది. మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పిలుపు మేరకు వృక్షార్చన విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఊరూరా విరివిగా మొక్కలు నాటారు. కేక్‌లు కోసి.. స్వీట్లు పంపిణీ చేసి.. 'హ్యాప్పీ బర్త్‌డే కేసీఆర్ సర్'.. అంటూ నినదించారు. జననేత నూరేళ్ల వర్ధిల్లాలంటూ ఆకాంక్షించారు. ఇదే సమయంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేశారు.

కార్పొరేషన్, ఫిబ్రవరి 17: తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు జిల్లావ్యాప్తంగా అంబురాన్నంటాయి. జిల్లా కేంద్రంలోని స్థానిక మార్కెట్ రోడ్డులోని వేంకటేశ్వర ఆలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పేదలకు అల్పాహారం పంచిపెట్టారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు హాజరయ్యారు. ఇక్కడ ఏఎంసీ మాజీ చైర్మన్ రెడ్డవేణి మధు, మాజీ కార్పొరేటర్లు బండారి వేణు, కంసాల శ్రీనివాస్, బీఆర్ఎస్ నేతలు ఆరె రవిగౌడ్, చుక్క శ్రీనివాస్, బొంకూరి మోహన్, వడ్లకొండ పర్శరాములు, సాయికృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, కలర్ సతన్న, దూలం సంపత్, గుర్రం మహేందర్, అజయ్ తదితరులు ఉన్నారు. అలాగే తెలంగాణచౌక్‌లో బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కట్ చేసి సంబురాలు జరుపుకొన్నారు. అనంతరం ప్రజలకు మొక్కలు పంపిణీ చేశారు. ఇక్కడ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ మండలాధ్యక్షులు కాసారపు శ్రీనివాస్‌గౌడ్, శ్యామ్ సుందర్‌రెడ్డి పాల్గొన్నారు.

మానకొండూర్, ఫిబ్రవరి 17: మండల కేంద్రంలోని పల్లెమీద చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన కేక్‌ను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, మండలాధ్యక్షుడు తాళ్లపెల్లి శేఖర్‌గౌడ్, నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కేక్ కట్ చేశారు. తర్వాత కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలాగే మండల కేంద్రంలోని భవిత దివ్యాంగుల పాఠశాలలో విద్యార్థులకు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం బాలికల ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు. కార్యక్రమాలలో మాజీ జడ్పీటీసీ తాళ్లపెల్లి శేఖర్‌గౌడ్, నాయకులు నల్ల గోవిందరెడ్డి, రామంచ గోపాల్‌రెడ్డి, శాతరాజు యాదగిరి, పిట్టల మధు, దండబోయిన శేఖర్, మర్రి కొండయ్య, బొంగోని రేణుక, కొండ్ర నిర్మల, ఇస్కుల్ల అంజయ్య, నామాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

గంగాధర, ఫిబ్రవరి 17: మధురానగర్‌లో ఏర్పాటు చేసిన కేక్‌ను చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కట్ చేశారు. గట్టుభూత్కూర్‌లో మాజీ సర్పంచ్ కంకణాల విజేందర్‌రెడ్డి కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. గర్శకుర్తి, ర్యాలపల్లిలో బీఆర్ఎస్ నాయకులు మొక్కలు నాటారు. ఇక్కడ నాయకులు వేముల దామోదర్, రామిడి సురేందర్, ఆకుల మధుసూదన్, సామంతుల శ్రీనివాస్,వడ్లూరి ఆదిమల్లు, జోగు లక్ష్మీరాజం, తదితరులు ఉన్నారు.

హుజూరాబాద్ టౌన్, ఫిబ్రవరి 17: పట్టణంలోని అంబేద్కర్‌చౌరస్తా బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గందె రాధికాశ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ కేక్ కట్ చేసి, పార్టీ శ్రేణులకు పంచిపెట్టారు. అలాగే, ప్రభుత్వ పాఠశాల మైదానంలో నాయకులు మొక్కలు నాటి కేసీఆర్‌పై అభిమానాన్ని చాటుకున్నారు. ఇక్కడ పార్టీ మండలాధ్యక్షుడు సంఘం అయిలయ్య, రాష్ట్ర నాయకుడు వీ రవీందర్‌రావు, నాయకులు రమాదేవి, లావణ్య, కుమార్‌యాదవ్, ప్రతాపకృష్ణ, ఉమామహేశ్వర్, శిరీష, పాల కిషన్, ముత్యం రాజు, ముక్క రమేశ్, ఇమ్రాన్, కొండ్రు నరేశ్, తాళ్లపెల్లి శ్రీనివాస్, కిరణ్‌గౌడ్, శ్రీనివాస్, తులసీ లక్ష్మణమూర్తి, సతీశ్‌గౌడ్, నాగరాజు, పంజాల శ్రీధర్, కమలాకర్‌గౌడ్, శివ, రాంరెడ్డి, రేణుక, రోషిందర్, మధు, రాజిరెడ్డి, రమేశ్, తదితరులు ఉన్నారు.

కలెక్టరేట్, ఫిబ్రవరి 17: కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వీరబ్రహ్మేంద్ర వృద్ధాశ్రమంలో తెలంగాణ ముస్లిం మేధావుల ఫోరం జిల్లా కార్యదర్శి మహ్మద్‌సలీం ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు, పాలు పంపిణీ చేశారు. ఇక్కడ ముస్లిం మేధావుల ఫోరం ప్రతినిధులు మహ్మద్ ఇర్ఫాన్, నయీమ్, అలీమొద్దీన్, తదితరులు ఉన్నారు.

వీణవంక, ఫిబ్రవరి 17: మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో మాజీ ప్రజాప్రతినిధులు, నేతలు కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఇక్కడ మాజీ సర్పంచులు పోతుల నర్సయ్య, పొదిల జ్యోతి-రమేశ్, మోరె సారయ్య, నేతలు రాయిశెట్టి శ్రీనివాస్, వోరెం భానుచందర్, యాసిన్, మధుసూదన్‌రెడ్డి, రాజమల్లు, సత్యనారాయణ, భూమయ్య, పర్లపెల్లి తిరుపతి, మహేశ్, నర్సింహారెడ్డి, సుధాకర్, పున్నంచందర్, క్రాంతి, మధు, శ్రీకాంత్, హరీశ్‌వర్మ, అఖిల్‌గౌడ్, ప్రవీణ్, శ్రీనివాస్, ముజాఫర్, రాజయ్య, ప్రభుఆనంద్, చరణ్, వైకుంటం ఉన్నారు.

సైదాపూర్, ఫిబ్రవరి17: మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య, వెన్నంపల్లి సింగిల్‌విండో చైర్మన్ బిల్ల వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ సారబుద్ల ప్రభాకర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చెల్లాల్ల రాజేశ్వర్‌రెడ్డి, నాయకులు ముత్యాల వీరారెడ్డి, అబ్బిడి రవీందర్‌రెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ, పైడిపల్లి రవీందర్‌గౌడ్, పైడిమల్ల తిరుపతి, తొంట రజినీకాంత్, తాటిపల్లి యుగేందర్‌రెడ్డి, పోతిరెడ్డి హరీశ్‌రావు, బానోత్ శంకర్‌నాయక్, రమేశ్‌నాయక్, కొంరయ్య, నారాయణ, ఆదిరెడ్డి, మహిపాల్‌సింగ్, వేణు, రమేశ్, శ్రీనివాస్, ఐలయ్య, రవి, రమేశ్, రాజిరెడ్డి, నరేశ్, తదితరులు ఉన్నారు.

ఇల్లందకుంట ఫిబ్రవరి 17: మండల కేంద్రంలో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు కేక్ కట్‌చేసి.. పండ్లు పంచిపెట్టారు. ఇక్కడ జడ్పీ మాజీ చైర్‌పర్సన్ విజయ, మాజీ ఎంపీపీ పావనివెంకటేష్, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ రామస్వామి, పీఏసీఎస్ వైస్ చైర్మన్లు కొంరెల్లి, వీర స్వామి, మాజీ ఎంపీటీసీలు ఓదెలు, విజయకుమార్, చిన్నరాయుడు, మాజీ సర్పంచులు మొగిలి, దిలీప్‌రెడ్డి, రజితా వాసుదేవరెడ్డి, రాజకొంరయ్య, నేతలు శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్, రాంరెడ్డి, కౌశిక్, రాజిరెడ్డి, శ్రీనివాస్ ఉన్నారు.

జమ్మికుంట, ఫిబ్రవరి 17: మండల కేంద్రంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి, మొక్కలు నాటారు. ఇక్కడ పార్టీ పట్టణాధ్యక్షుడు టంగుటూరు రాజ్‌కుమార్, సింగిల్‌విండో చైర్మన్ పొనగంటి సంపత్, పొడేటి రామస్వామి ఉన్నారు.

రామడుగు, ఫిబ్రవరి17: వెలిచాల శివారులో గల ప్రశాంత్ భవన్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, రామడుగు సింగిల్‌విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అనాథ చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి.. సంబురాలు జరుపుకొన్నారు. చిన్నారులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అనంతరం ప్రశాంత్‌భవన్ ఆవరణలో మొక్కలు నాటారు. గోపాల్‌రావుపేటలో గ్రామశాఖ అధ్యక్షుడు వేల్పుల హరికృష్ణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. వేడుకల్లో గంగాధర సింగిల్‌విండో చైర్మన్ దూలం బాలాగౌడ్, రామడుగు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంట్ల జితేందర్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్లు మామిడి తిరుపతి, గంట్ల వెంకటరెడ్డి, పూడూరి మణెమ్మ మల్లేశం, వైస్ చైర్మన్ చాడ ప్రభాకర్‌రెడ్డి, ఆర్‌బీఎస్ జిల్లా మాజీ సభ్యుడు వీర్ల సంజీవరావు, మాజీ సర్పంచులు పంజాల ప్రమీల జగన్‌మోహన్‌గౌడ్, చాడ ప్రసన్న చంద్రశేఖర్‌రెడ్డి, గుండి మానస ప్రవీణ్, చిలుముల రజిత ప్రభాకర్, సైండ్ల కవిత కరుణాకర్, జవ్వాజి శేఖర్, జూపాక తులసిప్రియ మునీందర్, మాజీ ఎంపీటీసీ వంచ మహేందర్‌రెడ్డి, ఆర్‌బీఎస్ మండల మాజీ కన్వీనర్ జూపాక కారుణాకర్, కొండగట్టు దేవస్థానం డైరెక్టర్ దాసరి రాజేందర్‌రెడ్డి, నాయకులు మధు, ప్రశాంత్, మల్లేశం, రమేశ్, కమలాకర్, కార్తీక్, బసంతం, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి, ఫిబ్రవరి17: పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు లోక రాజేశ్వరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి.. స్వీట్లు పంపిణీ చేశారు. ఇక్కడ మాజీ జడ్పీటీసీ ఇప్పనపల్లి సాంబయ్య, మాజీ ఎంపీపీ చిలుక రవీందర్, ఏఎంసీ మాజీ చైర్మన్ గడ్డం చక్కారెడ్డి, మాజీ సర్పంచులు వెల్మ నాగిరెడ్డి, గన్ను శ్రీనివాస్‌రెడ్డి నాయకులు నలుమాచు రామకృష్ణ, మాచర్ల వినయ్‌కుమార్, బందారపు అజయ్‌కుమార్, ఏనుగు స్వామిరెడ్డి, మారం యువరాజ్, పెద్దెల్లి అనిల్, మావురం మహేశ్, బీసవేని రాజశేఖర్, ఉస్కెమల్ల మధు, ముద్దంకుమార్, వడ్లూరి భుమయ్య, నరేశ్ రావణ్, లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.

తిమ్మాపూర్ రూరల్, ఫిబ్రవరి17: నుస్తులాపూర్‌లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రావుల రమేశ్ ఆధ్వర్యంలో స్థానిక ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి.. స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఇక్కడ నాయకులు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, ల్యాగల వీరారెడ్డి, బేతి శ్రీనివాస్‌రెడ్డి, పెట్టం రమేశ్, ముప్పడి సంపత్‌రెడ్డి, వంతడుపుల సంపత్, కనకం కొమురయ్య, పాశం అశోక్‌రెడ్డి, వంగాల శ్రీనివాస్‌రెడ్డి, అనిల్‌గౌడ్ ఉన్నారు.

శంకరపట్నం, ఫిబ్రవరి 17: మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంట మహిపాల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. తర్వాత మొక్కలు నాటారు. ఇక్కడ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పల్లె సంజీవరెడ్డి, పెద్ది శ్రీనివాస్‌రెడ్డి, గుర్రం రామస్వామి, గజెల్లి హనుమంతు, కల్లూరి పోచయ్య, గుర్రం శ్రీకాంత్, గొడిశాల తిరుపతి, పార్థసారథి, గూల్ల రమేశ్, సుభాష్‌రెడ్డి, ఎండీ అలీం, తాళ్లపల్లి శ్రీనివాస్, కల్లెపల్లి క్రాంతికుమార్, నాగయ్య, వావిలాల రాజు, రాజనర్సు ఉన్నారు.

గన్నేరువరం, ఫిబ్రవరి 17: మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు సోమవారం కేక్ కట్ చేసి.. స్వీట్లు పంపిణీ చేశారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంప వెంకన్న, మాజీ ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు ఆంజనేయులు, నాయకులు పుల్లెల లక్ష్మణ్, న్యాత సుధాకర్, పీచు మహేందర్‌రెడ్డి, వెంకటమల్లు ఉన్నారు.

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 17: శాతవాహన యూనివర్సిటీలో బీఆర్ఎస్వీ శాతవాహన యూనివర్సిటీ ఇన్‌చార్జి చుక్క శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఇక్కడ నేతలు మల్లెంకి శ్రీనివాస్, బీఆర్ఎస్వీ నగర అధ్యక్షుడు బొంకూరి మోహన్, నేతలు సముద్రల ఓంకార్, సయ్యద్ సోహెల్, నాయిని అన్వేశ్ ఉన్నారు.

చిగురుమామిడి, ఫిబ్రవరి 17: మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ నేతలు కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంచిపెట్టారు. ఇక్కడ మాజీ ఎంపీపీ కొత్త వినీత, జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, సాంబారి కొమురయ్య, మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, మండల మాజీ అధ్యక్షుడు రామోజు కృష్ణమాచారి, ఆర్‌బీఎస్ మండల మాజీ కోఆర్డినేటర్ పెనుకుల తిరుపతి, నాయకులు సన్నీల వెంకటేశం, సర్వర్‌పాషా, బెజ్జంకి లక్ష్మణ్, దుడ్డెల లక్ష్మీనారాయణ, కూతురు శరభందర్‌రెడ్డి, అనుమాండ్ల సత్యనారాయణ, మక్బుల్‌పాషా, ముక్కెర సదానందం, బోయిని శ్రీనివాస్, ఎస్‌కే సిరాజ్, పెసరి రాజేశం, బుర్ర తిరుపతి, నాగేల్లి రాజిరెడ్డి,బోయిని శంకర్, బొట్ల తిరుపతి ఉన్నారు.

కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 17: చెర్లభూత్కూర్‌లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, సింగిల్ విండో చైర్మన్ పెండ్యాల శ్యాంసుందర్‌రెడ్డి, అధ్యక్షుడు కూర శ్యాంసుందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి.. స్వీట్లు పంచిపెట్టారు. ఇక్కడ మాజీ ఎంపీటీసీ బుర్ర తిరుపతి, నాయకులు జక్కుల అజయ్, పోచమల్లు అనంతరెడ్డి, శంకర్ ఉన్నారు. చామనపల్లిలో మాజీ ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య కేక్ కట్ చేశారు. ఇక్కడ గర్వంధ శ్రీనివాస్, నర్సయ్య ఉన్నారు.

వీణవంక: కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

హుజూరాబాద్ టౌన్: కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు

తిమ్మాపూర్ రూరల్: హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చొప్పదండి: తెలంగాణ చౌరస్తా వద్ద కేక్ కట్ చేస్తున్న నాయకులు, ప్రజాప్రతినిధులు

చిగురుమామిడి: పీహెచ్‌సీలో పండ్లు పంపిణీ చేస్తున్న నేతలు

గన్నేరువరం: స్వీట్లు తినిపించుకుంటున్న నాయకులు

బాధిత కుటుంబానికి హరీశ్‌రావు పరామర్శ

సుగుణాదేవి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

కార్పొరేషన్, ఫిబ్రవరి 17: శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి పర్సనల్ సెక్రటరీ (గతంలో తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ అడిషనల్ పర్సనల్ సెక్రటరీ) పెండ్యాల అరుణ్ నానమ్మ సుగుణాదేవి ఇటీవల మృతి చెందింది. ఈ క్రమంలో సోమవారం సాయంత్రం బాధిత కుటుంబాన్ని మాజీ మంత్రిహరీశ్‌రావు పరామర్శించారు. సుగుణాదేవి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఇక్కడ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీఆ రామకృష్ణారావు, నగర అధ్యక్షుడు హరిశంకర్, నేత పున్నం అనిల్‌కుమార్ ఉన్నారు.

బీసీలను అణిచివేయాలని కుట్ర

తెలంగాణచౌక్, ఫిబ్రవరి17: బీసీలను అణిచివేసేందకు కాంగ్రెస్ కుట్రలు చేస్తుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జూజుల శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. నగరంలోని ప్రెస్ భవనంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య, కమిటీ సభ్యులతో కలిసి ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ సీట్లను బీసీలకు కాకుండా అగ్రవర్ణాలకు కేటాయించిందని ఆరోపించారు. రాష్ట్ర జనాభాలో 60శాతం బీసీలు ఉంటే.. అగ్రవర్ణాల వారికి టికెట్లు ఇచ్చారని మండిపడ్డారు. పట్టభద్రుల ఎమ్మెల్సీగా ప్రసన్న హరికృష్ణ గౌడ్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్యను గెలిపించాలని పిలుపునిచ్చారు. రాజ్యాధికారం కోసం బీసీలు ఐక్యంగా పోరాటాలు కొనసాగించాలన్నారు.

సమస్యలు పరిష్కరిస్తా

తెలంగాణచౌక్, ఫిబ్రవరి17: పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్వతంత్ర అభ్యర్థి హేమలత పటేల్ పేర్కొన్నారు. నగరంలోని ప్రెస్ భవనంలో సోమవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పట్టభద్రుల సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుక అవుతానన్నారు. మూడు నెలలకోసారి నిరుద్యోగులకు ఉద్యోగ మేళా నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాన్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై పోరాడి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

సైదాపూర్, ఫిబ్రవరి17: వెన్నంపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలను డీఈవో జనార్దన్‌రావు సోమవారం సందర్శించారు. పాఠశాలలోని మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. అనంతరం ఇంగ్లిష్ కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొన్నారు. ఇక్కడ జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్‌రెడ్డి, ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి, హెచ్ఎంలు ఉన్నారు.

ఎన్నికల హామీలు అమలు చేయాలి

తెలంగాణచౌక్, ఫిబ్రవరి17: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని జిల్లా ఆటో కార్మిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దె రాజేందర్ డిమాండ్ చేశారు. ఇటీవల వివిధ కారణాలతో ఐదురుగు ఆటో డ్రైవర్లు మృతిచెందగా, బాధిత కుటుంబసభ్యులను సోమవారం పరామర్శించారు. కుటుంబానికి 50కిలోల చొప్పున బియ్యం అందజేసి, మాట్లాడారు. ఉచిత బస్సు ప్రయాణంతో ఆటో డ్రైవర్ల పరిస్థితుల ఆందోళనకరంగా ఉందన్నారు. ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సంక్షేమ కోసం బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడ యూనియన్ ప్రధాన కార్యదర్శి బండారు సంపత్‌పటేల్, ఉపాధ్యక్షుడు రాంగోపాల్‌రెడ్డి, నాయకులు సాగర్, సత్యనారాయణ, సంపత్, తదితరులు ఉన్నారు.

ఉపకార వేతనాలు అందజేత

మానకొండూర్, ఫిబ్రవరి 17: మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ గ్రూప్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 21 మంది విద్యార్థినులకు ఉపకార వేతనాలు అందజేసినట్లు షోరూం ప్రతినిధి మహ్మద్ షరీఫ్ తెలిపారు. ఇక్కడ కళాశాల ప్రిన్సిపాల్ కే రాజేశ్వర్‌రావు, హుజూరాబాద్ కళాశాల ప్రిన్సిపాల్ వీ ఆంజనేయరావు, మలబార్ టీం సభ్యులు శ్రీనివాస్, విక్కీ, అధ్యాపకులు, తదితరులు ఉన్నారు.

మహిళల ఆరోగ్యమే రక్ష

జమ్మికుంట, ఫిబ్రవరి 17: మహిళల ఆరోగ్యమే కుటుంబానికి రక్ష అని హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ అరుణోదయ మండల సమాఖ్య కార్యాలయంలో మహిళలకు ఆహారం, ఆరోగ్యం అనే అవగాహన కల్పించారు. ఇక్కడ ఏపీఎం శ్రీనివాస్, హెల్త్ సూపర్‌వైజర్లు రత్నకుమారి, దేవేందర్‌రెడ్డి, తిరుపతి, సీసీలు మొగిలి, సురేశ్, సరిత, తదితరులు ఉన్నారు.

బైక్ ఢీకొని యువకుడి మృతి

మానకొండూర్, ఫిబ్రవరి 17: మండల కేంద్రానికి చెందిన రామంచ మణివర్ధన్ (18) హనుమకొండలోని అర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో డిగ్రీ ఫస్టియర్ చదువుతున్నాడు. ఆదివారం సాయంత్రం స్నేహితులు మాతంగి రవిచంద్ర, తాండ్ర అభిలాష్, కత్తి హృతిక్‌తో కలిసి హృతిక్ వ్యవసాయ క్షేత్రం వద్దకు వెళ్లాడు. తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో హృతిక్, అభిలాష్ కలిసి ఒక బైక్‌పై వెళ్లగా, రవిచంద్రతో కలిసి మణివర్ధన్ నడుచుకుంటూ ఇంటికి వస్తున్నాడు. ఈ క్రమంలో జమ్మికుంట వైపు నుంచి అతివేగంగా వస్తున్న ద్విచక్ర వాహనదారుడు మణివర్ధన్‌ను మహంకాళి ఆలయ సమీపంలో ఢీకొట్టగా, తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు హుటాహుటిన కరీంనగర్‌కు తరలించారు. వైద్యుల సూచన మేరకు సోమవారం హైదారాబాద్‌కు తీసుకెళ్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు. మణివర్ధన్ తండ్రి కిషన్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ లక్ష్మీనారాయణ తెలిపారు.

చర్యలు తీసుకోవాలి

తెలంగాణచౌక్, ఫిబ్రవరి17: జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియం సమీపంలోని సర్వేనంబర్లలో (291, 292) గల 8గుంట భూమిని మల్లారెడ్డి కబ్జా చేసి.. ఇబ్బందులకు గురి చేస్తున్నాడని రిటైర్డ్ ఉద్యోగి లింగంపల్లి అంజయ్య ఆరోపించారు. నగరంలోని ప్రెస్‌భవనంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో కుటుంబ సభ్యులతో కలిసి మాట్లాడారు. తల్లిదండ్రుల నుంచి వారస్వతంగా వచ్చిన భూమిలో తప్పుడు పత్రాలతో మల్లారెడ్డి నిర్మాణం చేపట్టాలని చూస్తున్నట్లు ఆవేదన చెందారు. అధికారులు స్పందించి తన భూమిని అప్పగించాలని అంజయ్య కోరారు.

చరిత్ర పురుషుడు కేసీఆర్

తెలంగాణచౌక్, ఫిబ్రవరి17: ఎన్నో ఆటుపోట్లు ఎదురైనా పడిలేచిన కెరటంలా రాజకీయంలో నిలదొక్కుకున్న తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ చరిత్ర పురుషుడని రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు పేర్కొన్నారు. నగరంలోని ఆ సంఘు కార్యాలయంలో సోమవారం జిల్లా కమిటీ సభ్యులతో కలిసి మాట్లాడారు. నమ్మిన సిద్ధాతం కోసం రాష్ట్ర సాధనే లక్ష్యంగా పోరాడిన మహనీయుడు కేసీఆర్ అని కొనియాడారు. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ఆదర్శంగా నిలిపి.. దేశ రాజకీయాల్లో చెరుగని ముద్ర వేశారని తెలిపారు.

పరిసరాల శుభ్రతతో ఆరోగ్యం

గంగాధర, ఫిబ్రవరి 17: పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యంగా ఉండవచ్చని వైద్యాధికారి శ్వేత పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్వశక్తి కార్యాలయంలో సంఘం సభ్యులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. వ్యాధుల నివారణ, వ్యాధినిరోధక శక్తిని పెంచుకోవడం, ఆరోగ్య మహిళ గురించి వివరించారు.

అవగాహన పెంచుకోవాలి

శంకరపట్నం, ఫిబ్రవరి 17: పోషక విలువలపై మహిళలు అవగాహన పెంపొందించుకోవాలని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ప్రవణ్‌కుమార్ సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని సెర్ప్ కార్యాలయంలో పుడ్ న్యూట్రిషన్ హెల్త్ అండ్ వాష్ ఆధ్వర్యంలో వీఓఏలకు ఒక రోజు శి